క్లుప్తంగా

సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులు ఏకం కావాలి



బాన్సువాడ : ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోసం ఏకం కావాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టు విఠల్ అన్నారు. శనివారం బాన్సువాడలోని ఆర్టీసీ డిపోలో ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను బీసి డీ నుంచి బీసి ఏలోకి మార్చాలని, బీసీ ఏ జీవో 15 సాధనకు యాక్షన్ ప్లాన్‌తో ముందుకు సాగాలని అన్నారు. ప్రతీ గ్రామంలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగులు నాయిని శంకర్, గంగారం, శ్రీనివాస్, రామస్వామి, నరేష్, ప్రమోద్, సంజయ్, లక్ష్మీనారాయణ, పండరి, బాలచంద్రం తదితరులు ఉన్నారు.

కార్మికుల సభ్యత్వ నమోదు



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని మాచాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు సాయిబాబా శనివారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికులు ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ద్వారా చేకూరే ప్రయోజనాలను సాయిబాబా కార్మికులకు వివరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దేవదాస్, విజయరావు, దేవయ్య తదితరులున్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



కామారెడ్డి టౌన్ : రైతు పండించిన పంటలకు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూమన్న డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈనెల 25, 26, 27వ తేదీల్లో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఎల్ఎన్ గార్డెన్‌లో జరిగే రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిజామాబాద్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అడ్డంకి రాజేశ్వర్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవయ్య, నాయకులు మల్లేష్, నర్సయ్య, బాలరాజు, ఈశ్వర్, సాయిలు తదితరులున్నారు.

తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి



కామారెడ్డి టౌన్: త్వరలో ప్రారంభమయ్యే వరి కొనుగోలు కేంద్రాలలో తూకంలో మోసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతిరాం నాయక్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో మాట్లాడారు. గతంలో ప్రభుత్వాధికారులు, రైస్ మిల్లర్లు కలిసి క్వింటాలకు నాలుగు నుంచి ఐదు కిలోల వరకు తూకంలో రైతులకు మోసం చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఉప్పల సాయిలు, సంజీవ్, కిషన్ నాయక్, వసంతరావు, దశరథం, ప్రకాశ్ తదితరులున్నారు.

దాతల సహకారంతో తరగతి గదుల నిర్మాణం



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పర్మళ్ల ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. టీడీఎఫ్ సంస్థ ప్రతినిధులు నూతనంగా తరగతి గదులు నిర్మించడానికి ముందుకు వచ్చినట్లు హెచ్ఎం రాజేందర్ తెలిపారు. శనివారం తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధుల బృందం పాఠశాలను సందర్శించారు. వారితో పాటు డీఈవో రాజు, ఎంఈవో శౌకత్‌అలీ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ, ఏఎంవో వేణుశర్మ, ఎస్జీటీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాములు పాఠశాలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా టీడీఎఫ్ ప్రతినిధులు రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ వాణి, సుశీల్‌కుమార్‌లను పాఠశాల సిబ్బంది సన్మానించారు. సందీప్, రాజాగౌడ్, ఎస్ఎంసీ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



బోర్లం ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభిస్తున్న ఎంఈవో నాగేశ్వరరావు



రాజంపేట ప్రాథమిక పాఠశాలలో.. ప్రారంభిస్తున్న ఎంఈవో పూర్ణ చందర్‌రావు



శెట్పల్లి ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో శౌకత్‌అలీ

సులభంగా అర్థమయ్యేందుకు 'ఏఐ'

- కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా పాఠాలు ప్రారంభం
- విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- జిల్లా విద్యాశాఖ అధికారి రాజు



ఎల్లారెడ్డి: కళ్యాణి జెడ్పీ పాఠశాలలో ఏఐ పరిజ్ఞాన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఈవో రాజు



రామారెడ్డి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పిస్తున్న ఎంఈవో ఆనంద్‌రావు

ఎల్లారెడ్డి: చదువులో వెనకబడిన విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమయ్యేందుకు ప్రభుత్వం ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పరిజ్ఞాన కేంద్రాలను ప్రారంభించిందని డీఈవో రాజు అన్నారు. ఇందుకుగాను పాఠశాలలకు కంప్యూటర్లను అందించిందన్నారు. శనివారం ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామ జెడ్పీ పాఠశాలలో ఏఐ కోర్సులకు సంబంధించిన కంప్యూటర్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 3,4,5వ తరగతులలో చదువుతున్న వెనుకబడిన విద్యార్థుల సౌకర్యార్థం ఏఐ కోర్సుల ద్వారా విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు.దీంతో విద్యార్థుల చదువులో నాణ్యత పెరుగుతుందన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో మండలానికి ఒక పాఠశాలలో ప్రస్తుతం ఈకంప్యూటర్ కోర్సులను ప్రారంభించామని, వచ్చే విద్యాసంవత్సరానికి అన్ని పాఠశాలల్లో ఈకోర్సులు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశం, సెక్టార్ ఆఫీసర్ వేణుశర్మ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సంగ్యా తదితరులున్నారు.

బాన్సువాడ రూరల్/రామారెడ్డి/కామారెడ్డి క్రైం /లింగంపేట : బాన్సువాడ మండలంలోని బోర్లం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎంఈవో నాగేశ్వరరావు కంప్యూటర్‌లను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,4,5 తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులకు కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా బోధించడం జరుగుతుందన్నారు. అలాగే రామారెడ్డి మండలకేంద్రంలోని ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో.. ఎంఈవో ఆనంద్‌రావు, లింగంపేట మండలం శెట్పల్లి ఉన్నత పాఠశాలలో.. ఎంఈవో శౌకత్‌అలీ రాజంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, బస్వన్నపల్లి లోని ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్‌లను ఎంఈవో పూర్ణ చందర్‌రావు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు వెంకటరమణ, వై. ఆనంద్, ఈశ్వరయ్య, వసుధ, పాఠశాలల హెచ్ఎంలు గోపి, గోపాల్ రావు, విజయలక్ష్మి, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు రాజు, ఉపాధ్యాయులు పద్మ శ్రీనివాస్, అయ్యాల సంతోష్, అనిల్ కుమార్, వసంత, శ్యామల, అఖిల్, రవి, ప్రదీప్, రాములు, హరికిషన్, సర్దార్, రాజు సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మారిన కల్వర్టు

- కామారెడ్డి –ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో..
- పట్టించుకోని అధికారులు
- మరమ్మతులు చేయాలని ప్రజల వినతి



తాడ్వాయిలోని కామారెడ్డి–ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమం సమీపంలో కామారెడ్డి –ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. కల్వర్టును నాసిరకంగా నిర్మించడంతో శిథిలావస్థకు చేరింది. దీంతో సిమెంటు, కంకర, ఇనుపరాడ్లు తొలగిపోయాయి. దీంతో పెద్ద గుంత ఏర్పడింది. రాత్రివేళల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దగ్గరకు వచ్చేంత వరకు గుంత ఏర్పడకుండా ఉంది. ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కల్వర్టుకు మరమ్మతులు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఎస్పీని కలిసిన టీఎన్‌జీవోస్ నాయకులు



కామారెడ్డి అర్బన్ : తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం నాయకులు శనివారం జిల్లా ఎస్పీ రాజేశ్‌చంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్‌రెడ్డి, కార్యదర్శి ముల్క నాగరాజు, కోశాధికారి ఎం.దేవరాజు, ప్రతినిధులు చక్రధర్, సాయిలు, రాజేశ్వర్, రాజ్‌కుమార్, సాయినాథ్, శ్రీనివాస్‌రెడ్డి, సృజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ



భిక్కనూరు : రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 14 ఫుట్‌బాల్ పోటీల్లో భిక్కనూరుకు చెందిన బాలుడు శరత్‌చంద్ర ప్రతిభను కనబరుస్తున్నాడు. వనపర్తిలో జరుగుతున్న పోటీల్లో ఆయన పాల్గొన్నాడు. మెదక్ జిల్లా జట్టు తరఫున ఆడటంతో కెప్టెన్‌గా శరత్ చంద్ర వ్యవహరిస్తున్నాడు. వివిధ జిల్లాలపై జరిగిన పోటీల్లో తన జట్టు విజయం సాధించడంలో ప్రతిభను చూపడంతో పలువురు అభినందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న షబ్బీర్ అలీ



తాడ్వాయి మండలం సంగోజీవాడిలో..

కామారెడ్డి టౌన్ : నియోజకవర్గంలోని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పంపిణీ చేశారు. 24 మంది బాధితులకు రూ. 20 లక్షలకు పైగా చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఉపశమనం కలిగిస్తాయని షబ్బీర్ అలీ అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంగోజీవాడి గ్రామంలో..

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని సంగోజీవాడి గ్రామంలో శనివారం ఇద్దరు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఇంటింటికి తిరుగుతూ చెక్కులను అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గైని శివాజీ, నాయకులు లింగం, మైమూద్, బాలరాజు, బాలాగౌడ్, బంగారం, హనీఫ్, రవి, దస్తగిరి, షాబుద్దీన్, రాజు, చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి



రాముల గుట్ట తండాలో ఇంటి నిర్మాణానికి ముగ్గు వేస్తున్న ఎంపీడీవో సూర్యకాంత్

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండలంలోని రాముల గుట్ట తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ఎంపీడీవో సూర్యకాంత్ అన్నారు. గ్రామానికి 46 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. శనివారం నాలుగు ఇళ్లకు ముగ్గు వేసి నమూనా చూపించామన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షలు అందిస్తుందని లబ్ధిదారులు ముందుకు వచ్చి నిర్మించుకోవాలన్నారు. ఆయన వెంట కార్యాలయ సిబ్బంది సంగమేశ్వర్, మాజీ సర్పంచ్ గోపాల్, లబ్ధిదారులు ఉన్నారు.

మల్లయ్యపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పరిశీలన

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి మండలంలోని మల్లయ్యపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను ఎంపీవో ప్రకాష్ శనివారం పరిశీలించారు. శనివారం లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులకు సంబంధించి అధికారులు మార్కింగ్ వేశారు. మార్కింగ్ పనులను ఎంపీవో పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తదితరులున్నారు.

తహసీల్ కార్యాలయం తనిఖీ



నిజాంసాగర్(జుక్కల్): మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని శనివారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి తనిఖీ చేశారు. తహసీల్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు, ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం వివరాలను తెలుసుకున్నారు. భూముల రిజిస్ట్రేషన్లు చేపట్టడంతో పాటు భూముల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ తహసీల్దార్ ఉన్నారు.

ధాన్యం దళారులకు విక్రయించొద్దు



ఎల్లారెడ్డిరూరల్: రైతులు దళారులకు ధాన్యం విక్రయించొద్దని ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ నర్సింలు అన్నారు. శనివారం ఆయన సొసైటీ కార్యాలయంలో మాట్లాడారు. సొసైటీల ద్వారా త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు గోపి, సుఖేందర్‌రెడ్డి తదితరులున్నారు.

బోర్ల వద్ద కెపాసిటర్లు బిగించుకోవాలి



కామారెడ్డి క్రైం : రైతులు బోరు మోటార్ల వద్ద కెపాసిటర్లను బిగించుకోవాలని డీఈఈ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. శనివారం రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతు పొలంబాట నిర్వహించారు. రైతులు విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఏఈ నాందేవ్, లైన్‌మెన్ బ్రహ్మం, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలి



విజయస్ఫూర్తిలో పాల్గొన్న పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు

లింగంపేట(ఎల్లారెడ్డి): ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదవాలని హెల్పింగ్ బ్రిడ్జ్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. శనివారం మండలంలోని పోతాయిపల్లి, పొల్కంపేట, అయిలాపూర్, భవానిపేట ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ విజయ స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు అజయ్, సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. భయం వీడి ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని సూచించారు. రామానుజాచారి, రాజు, ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, సురేష్, నర్సింలు, దేవేందర్, నారాయణరావు, సాయన్న, తిరుపతి, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

మత్తమాలలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న పాట్నా హైకోర్టు న్యాయమూర్తి



ఎల్లారెడ్డి: మండలంలోని మత్తమాల గ్రామంలోని మాజీ సర్పంచ్ కిషన్‌రెడ్డి స్వగృహంలో నిర్వహించిన యాగం, పూజ కార్యక్రమాలలో పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి, నిజామాబాద్ జిల్లా న్యాయమూర్తి సునీతలు హాజరయ్యారు. కిషన్‌రెడ్డి ఇంటిలో నిర్వహించిన పలు పూజా కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ ప్రారంభోత్సవం



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని శేర్‌ఖాన్‌పల్లి గ్రామంలో శనివారం వీరాంజనేయ స్వామి ఆలయ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మొదటి రోజు ఆలయ పుణ్యావాచనం, విగ్రహాలకు జలధివాసం, ధాన్య దివాసం, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ, విగ్రహ ప్రతిష్ఠ జరిగి 41 రోజులు కావడంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు గురుస్వామి హోటల్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. సదాశివనగర్ సనాతన భజన మండలి ఆధ్వర్యంలో భజన కీర్తనలు ఆలపించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర ఆలయంలో..



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా భక్తులు ఆలయం చుట్టూ తిరుగుతూ చావ తీశారు.

సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో..



మద్నూర్(జుక్కల్): మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం భక్తుల రద్దీ నెలకొంది. అర్చకులు విజయ్, అరవింద్ మహరాజ్‌లు ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారికి పల్లకీ సేవా నిర్వహించారు. భక్తులు, వార్కారీలు ఆలయంలో భజన, కీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులతో ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.

వచ్చే నెల 10న భూదాన యజ్ఞోత్సవం



కామారెడ్డి అర్బన్: స్థానిక శ్రీశారదా మాతా ఆదిశంకర ఆలయ ప్రాంగణంలో శ్రీనవదుర్గ మండప నిర్మాణ ఫలం భూదాన సంకల్ప విశేషపూజ యజ్ఞోత్సవం వచ్చేనెల 10న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు కే.మహిపాల్‌రెడ్డి, రాంరెడ్డి, సాయిరెడ్డిలు తెలిపారు. భూదాన యజ్ఞోత్సవ ఆహ్వానపత్రికలను శనివారం వారు ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి పీఠాధిపతులు శ్రీవిద్యా శంకరభారతి, శ్రీమాధవనంద సరస్వతి స్వాములతో పాటు వేదపండితులు జి.ఆంజనేయశర్మ హాజరవుతారని పేర్కొన్నారు.

హుండీల లెక్కింపు



మాచారెడ్డి : మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శనివారం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయరామారావు ఆధ్వర్యంలో ఎనిమిది హుండీలను లెక్కించారు. మొత్తం ఆదాయం రూ.2,12,282 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీధర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, చుక్కాపూర్ గ్రామ సేవా సమితి మహిళలు పాల్గొన్నారు.

సంక్షిప్తం

స.హ.చట్టం పరిరక్షణ కమిటీ మండల కార్యదర్శిగా నీల రవి



ఎల్లారెడ్డి: సమాచారహక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఎల్లారెడ్డి మండల కార్యదర్శిగా నీల రవిని నియమిస్తున్నట్లు పరిరక్షణ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. రాష్ట్ర డైరెక్టర్ సలీం ఎల్లారెడ్డి కార్యదర్శిగా రవికి నియామక పత్రం అందించినట్లు ఆయన తెలిపారు.

దివ్యాంగులు సౌకర్యాలను వినియోగించుకోవాలి



గాంధారి(ఎల్లారెడ్డి): దివ్యాంగులు ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలను వినియోగించుకోవాలని జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శనివారం పాఠశాలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య, శ్రీనివాస్, విజయ్, భవిత కేంద్రం నిర్వాహకుడు సాయన్న, ఉపాధ్యాయులు, దివ్యాంగుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికూలీల హాజరుశాతాన్ని పెంచాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గ్రామంలో జరుగుతున్న ఉపాధిపనుల్లో కూలీల హాజరుశాతాన్ని పెంచాలని నాగిరెడ్డిపేట ఎంపీడీవో ప్రభాకరచారి సూచించారు. మండలంలోని వదల్‌పర్తిలో జరుగుతున్న ఉపాధిపనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరుకు సంబంధించి మస్టర్లను ఆయన తనిఖీ చేశారు. నిబంధనలకు అనుగుణంగా కొలతల ప్రకారం పనులు చేపట్టాలని కూలీలతో ఆయన పేర్కొన్నారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శి అజీమోద్దీన్ ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని లింగంపల్లి(ఖుర్దు), కొయ్యగుండు తండాల్లో శనివారం అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపీడీవో నరేష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, టీచర్ హాజరు పట్టికలను పరిశీలించారు. చిన్నారులకు రుచికరమైన నాణ్యమైన భోజనం పెట్టాలని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల శివారులోని వైకుంఠధామం, కంపోస్టు షెడ్డు, పల్లె ప్రకృతి వనం, నర్సరీలను పరిశీలించారు. మొక్కలు ఏపుగా పెరిగేలా రోజు నీళ్లు పట్టాలని సూచించారు. ఆయన వెంట కార్యదర్శులు ఉన్నారు.